ప్రచురణార్హమైన

భారత దేశ సర్వోన్నత న్యాయస్థానము
క్రిమినల్ అప్పీల్ సంబంధిత కోర్ట్ అధికార పరిధి
**క్రిమినల్ అప్పీల్ సంఖ్య-603/2019**
(ఎస్.ఎల్.పి.(క్రిమినల్) 655/2019 ద్వారా)

జి.రమేష్ ... అప్పీలుదారు

మరియు

కనికే హరీష్ కుమార్ ఉజ్వల్ మరియు ఇతరులు .... ప్రతివాదులు

## తీర్పు

**డాక్టర్.ధనుంజయ వై.చంద్రచూడ్-న్యాయమూర్తి**

1.పిటిషను మంజూరు చేయడమైనది.

2. సదరు అప్పీలు హై కోర్టు ఆఫ్ జ్యూడికేచర్ , హైదరాబాద్ లో ఏక సభ్య న్యాయమూర్తి గారి తీర్పు , తారీఖు 13 జూన్ నెల 2018 పై వచ్చినది. 1 వ ప్రతివాది దాఖలు చేసిన పిటిషను , సెక్షన్ 482 , క్రిమినల్ ప్రొసీజర్ కోడ్ 1973 క్రింద అనుమతి ంచుచూ, సదరు ఉన్నత న్యాయస్థానం (3) క్రిమినల్ ఎం.పి.నెం.295/2014 సి.సి.నెం.751/2012 లో) స్పెషల్ జ్యూడీషియల్ మేజిస్ట్రేట్ గారు సెక్షన్ 138 క్రింద చెల్లింపు బదలాయింపు చేయదగిన ఉపకరణము N.I.యాక్టు 1881 (సదరు చట్టము) పై వచ్చిన ఫిర్యాదు పై ఇచ్చిన ఉత్తర్వులను రద్దు చేయడమైనది.

3. అప్పీలు దారే ఫిర్యాది. మొదటి ముద్దాయి ఒక భాగస్వామ్య సంస్థ. దాని పేరు వైనిక్కర్ కార్పొరేట్ సర్వీసుసంస్థ యొక్క భాగ్యస్వామి.

4. 3 వ ముద్దాయి కార్యనిర్వాహక భాగస్వామి. మొదటి ప్రతివాది , రెండవ ముద్దాయిగా చూపబడిన సంస్థలో భాగస్వామి. ఫిర్యాదుదారు చెప్పేది ఏ మనగ భాగస్వామ్య సంస్థ డేటా నమోదు పనిని చేయుచున్నది. డేటా నమోదు ఒప్పందములను పొందిన తరువాత ఉప ఒప్పందములను ఇతర

సంస్థలతో చేసుకొని , సదరు పనులను కావించు కోనెడివారు. ఫిర్యాదుదారులోని ముఖ్యమైన వివాదాస్పదమైన, పేరాగ్రాఫ్ 1 నుండి 7 వరకు, ఈ కేసులో ఉన్నవి. ఈ క్రింద పొందుపరచడమైనది.

(1) ముద్దాయి నెం.3 అయిన కార్య నిర్వాహక డైరెక్టర్ , మరియు ముద్దాయి నెం.2 మెస్సర్స్ వెనిక్కర్ కార్పొరేషన్, సర్వీసెస్, హైదరాబాద్, వారు డేటా నమోదులో భాగస్వాములు , వారు డేటా నమోదు సేవలను ఒప్పందములు కుదుర్చుకొని ఉప ఒప్పందములు చేసుకొని సదరు పనిని పూర్తి చేయుచున్నారు.

(2) ముద్దాయిలు , డేటా సేవలను ఫిర్యాదు దారునికి ఆగష్టు నెల 2010 స ంవత్సరంలో ఇచ్చి , రూపాయలు 1 ,00,000/- ముందు జాగ్రత్త చర్యగా తీసుకొన్నారు , సదరు మొత్తమును రెండు చెక్కుల రూపములో వారి ఖాతా నెం 304011014832 ఇంగ్ వైశ్యా బ్యాంకులో 30-08-2010నాడు జమ చేయబడినది. తదుపరి ఫిర్యాదుదారునికి డేటా నమోదు పని నిర్ణయించి , సెప్టెంబర్ 2010 నుండి డిసెంబర్ వరకు అప్పగించడమైనది.

(3) ఫిర్యాదుదారు డేటా నమోదు పనులు ఆ నాలుగు నెలలలో రూ.8 ,50,000విలువ గల పనులకు ఒప్పుకున్న విధముగా చేసెను. వారు చేసిన పనికి , చెక్కు నెం.929605 తేదీ.1-11-2010 , యాక్సిస్ బ్యాంక్ హైదరాబాద్, రూ.2,00,000 విలువ గల చెక్కులను,సెప్టెంబర్ నెలకు చేసిన పనికి, మరియు చెక్కు నెం.929620 తేదీ 18-12-2010 యాక్సిస్ బ్యాంక్ హైదరాబాద్, రూ.2,50,000 విలువ గల చెక్కులను అక్టోబర్ నెలకు, పనికి జారీ చేసినారు.

4.ఫిర్యాదిదారు సదరు రెండు చెక్కులను , చెల్లింపుల కొరకు తన బ్యాంకు అయిన హెచ్.డి.ఎఫ్.సి. మహబూబ్ నగర్ నందు జమచేయగా , ఆ రెంటినీ బ్యాంకు వారు ఖాతాలో సరిపడు నగదు లేదని , వాపసు చేసినారు. సదరు చెక్కు వాపసు విషయమును ముద్దాయికి తెలియపరిచి , వాపసు కాబడిన చెక్కుల తాలూకు డబ్బును , తదుపరు నెల అయిన నవంబర్ మరియు డిసెంబర్ 2010 , పైకముతో చెల్లించమని అభ్యర్ధించెను.

(5) దరిమిలా ముద్దాయి నెంబర్.2 రూ.1 ,00,000/-ను అతని ఖాతా నెంబర్.10141560000576 నుండి ఫిర్యాదు దారునిఖాతానెంబర్.10141070007111హెచ్.డి.ఎఫ్.సి. బ్యాంక్ ,మహబూబ్నగరుకుతేదీ.08-02-2011 మరియు తేదీ.10.02.2011 నాడు బదలాయింపు చేసెను. వారు ఫిర్యాదు దారునుకి మిగిలిన దానిని కొద్ది సమయములో చెల్లించేదననిభరోసా ఇచ్చేను. ముద్దాయి నెం.2 ఫిర్యాదుదారుని బావగారి కుమారుడైనందున , నమ్మి కొద్ది కాలము మౌనముగా ఉండిపోయేను. వారు చెల్లింపుల

విషయములో విఫలమైనందున, ఫిర్యాదుదారుడు జనవరి నెల 2011 సంవత్సరం నుండి, సిబ్బందికి జీతాల చెల్లింపులు చేయలేక సదరు పనిని కొనసాగించలేకపోయెను.

(6) తదుపరి అనేక సార్లు చేసిన పనికి రావలసిన పైకము రూ.7 ,50,000/- మరియు ముందు జాగ్రత కొరకు జమ చేసిన రూ.1,00,000 చెల్లించమని కోరిన మీదట ముద్దాయి నెం.3 మరో రెండు యాక్సిస్ బ్యాంక్ లిమిటెడ్ , హైదరాబాద్ వారి చెక్కులు నెం.929675 మరియు 929676 తేదీ.30.05.2011 మరియు 19.07.2011 , ఒక్కొక్కటి రూ.2 ,00,000 ల విలువగలవి. బ్యాంక్ , బాకీలోని కొంత భాగముగా ఇచ్చి , మిగతా సొమ్మును కొద్ది కాలములో చెల్లించెదనని భరోసా ఇచ్చేను.

(7) ఫిర్యాదుదారుడుసదరుచెక్కు నెం.929675 అతని బ్యాంకు నందు జమ చేయగా, తేదీ 30-05-2011 నాడు ఖాతాదారుని ఖాతాలో సరిపడు నిల్వ లేదని వెనక్కు ఇచ్చినారు. ఫిర్యాదుదారుడు సదరు విషయమును ముద్దాయికి తెలుపగా , అతను ఇంకొకసారి జులై 2011 లో రెండు చెక్కులను జమ చేయమని భరోసా ఇచ్చిన్నారు. అతని విన్నపము మేరకు ఫిర్యాదుదారుడు ఆ రెండు చెక్కుల నెం.929675 మరియు 929676 లను 2011 జులై మాసములో మరలా జమచేయగా , బ్యాంకు నందు సరిపడ నిల్వ ఖాతాదారుని ఖాతాలో లేనందున ఆ రెండు చెక్కుల తేదీ 14-07-2011 మరియు 20-07-2011 నాడు వాపసు కాబడినవి. అప్పటి నుండి ఫిర్యాదిదారుడు ముద్దాయిని చెక్కులలోని పూర్తి మొత్తము చెల్లింపుల కొరకై , సంప్రదించుటకు ప్రయత్నించినను , వారు సదరు ఫిర్యాదిని విస్మరించేను. ఫిర్యాదులోని 8 వ పేరాలో, సొమ్ము చెల్లింపు కొరకు ఒక నోటీసు 30 రోజుల వ్యవధిలో అనగా 1 వ తారీఖు ఆగష్టు నెల 2011 సంవత్సరంలో చెక్కు నిరాధారణకు గురి అయిన వెంటనే ఇవ్వబడినదిగా చెప్పబడినది. అయిననూ చెల్లింపు జరగలేదు.

(5) సదరు ఫిర్యాదును 19 వ తారీఖు సెప్టెంబర్ నెల 2011 సంవత్సరంలో స్పెషల్ జ్యూడీషియల్ మేజిస్ట్రేట్ 1 వ గ్రేడ్ కోర్టు నందు దాఖలు చేయబడినది. 1 వ ప్రతివాది కోర్టులో హాజరు కానందున ప్రతివాది పై బెయిలుకు ఆమోదంకాని వారెంట్ జారీ చేయబడినది. సదరు వారెంటు మరలా వెనక్కి తీసుకోవడమైనది. 1 వ ప్రతివాది సెక్షన్ 482 క్రింద కేసు వేయడమైనది. ఉన్నత న్యాయస్థానం సదరు కేసును వారి ఉత్తర్వులుమరియు తీర్పు ద్వారా కొట్టివేసెను.

(6) ఫిర్యాదుదారుని ఫిర్యాదు లోని 5 వ పేరాలో సెక్షన్ 138 క్రింద లేవనెత్తిన అంశములు , ప్రతివాదిని క్రిమినల్ కేసులో ఇరికించుటకు తగినవి కావని హై కోర్టు భావించినది. హై కోర్టు వారి అభిప్రాయం పైననే ప్రస్తుత అప్పీలు ఈ కోర్టు పరిశీలనలో ఉంది.

(7) అప్పిలెంట్ తరపు న్యాయవాది మిస్.భాభ్న దాస్ గారి వాదన ఏ మనగా హైకోర్టు ఫిర్యాదును కొట్టివేయడం వలన అది స్పష్టమైన తప్పు చేసినది. ఈ సందర్భముగా న్యాయవాది ఈ కోర్టు లో ఇవ్వబడిన తీర్పు గునమల సేల్స్ ప్రవేట్ లిమిటెడ్ మరియు అనుమెహతా మరియు ఇతరులు కేసులోని తీర్పును ఉదహరించుచూ , చెప్పినది ఏమనగా ఫిర్యాదులో అంశములు సరిపోవుననియు మరియు 141 సెక్షన్ క్రింద ఫిర్యాదుకు, ఆ అంశములు సరిపోవునని వాదించినారు.

(8) మరోవైపు 1 వ ప్రతివాది తరపు న్యాయవాది అభిమన్యు భండారి వాదన ఏ మనగా 141(1) సెక్షన్ క్రింద , ఒక తప్పు చేసిన వ్యక్తి ఒక కంపెనీ అయినచో , ఆ సదరు వ్యక్తి ఒక సంస్థ అయినచో , దానిలోని అందరు వ్యక్తులు , ఒక తప్పును చేసినట్లైతే , నేరము చేసిన సమయంలో అందులోని భాగస్వాములు ఆ కంపెనీ వ్యవహారములో అందరూ భాధ్యులుగా తప్పు చేసినట్లు భావించవలెను. అతను చెప్పేది ఏ మనగా ,1 వ ప్రతివాది "కంపెనీ" ఇన్ చార్జుగా ,ఉన్నాడని, సదరు ఫిర్యాదులో ఎక్కడా పేర్కొనలేదు. 1వ ప్రతివాది తరపున అతని వాదన ఏమనగా , అతడు కువైటులోని జాతీయ బ్యాంక్ నందు ఉద్యోగిగా ఉన్నాడు కావున అతనికి భాగస్వామ్య సంస్థ లోని రోజు వారి కార్యకలాపాములతో సంబంధం లేదు. అట్టి పరిస్థితులలో న్యాయవాది గారి నివేదన ఏ మనగా , ఉన్నత న్యాయస్థానం , సదరు ఫిర్యాదును కొట్టివేసినందున , సర్వోన్నత న్యాయస్థానము తనకు గల విశేష అధికారము 136 (ఆర్టికల్) క్రింద ఉపయోగించకుండ ఉన్నత న్యాయస్థానం వారి తీర్పు మరియు ఉత్తర్వుల పై కల్పించుకోవద్దని నివేదించుచున్నాడు.

9.సెక్షన్ 141 (1) ఈ క్రింద విధముగా ఉన్నది.

1. సెక్షన్ 138 క్రింద తప్పు చేసిన వ్యక్తి ఒక కంపెనీ అయినచో, అందులోని అందరూ ఆ సమయంలో నేరము చేసినచో, ఇంచార్జ్ అయిననూ. ఆ కంపెనీ సాగించే కార్యకలాపాములకు అందరూ భాధ్యులే , మరియు వారందరూ తప్పు చేసినట్లే , వారందరిపైన చట్టపరమైన చర్యలు తీసుకొనవచ్చును అయితే ఈ ఉప సెక్షన్ ప్రకారం ఒక వ్యక్తి తనకు ఈ నేరంలో ఇతని దృష్టికి రాలేదని , నిరపరాధి అని నిరూపించుతే, లేదా అతను అన్ని విధములుగా ఆ నేరము నిరోధించుటకు శ్రద్ధ చూపించనట్లైతే (ఇక తదుపరి ఏమనగా, ఒక వ్యక్తి ఒక కేంద్ర ప్రభుత్వ సర్వీసులో గాని , రాష్ట్ర ప్రభుత్వ సర్వీసులో గాని లేదా ఒక ఆర్థిక కార్పొరేషన్ కేంద్ర ప్రభుత్వ ఆధ్వర్యంలోగాని ,రాష్ట్ర ప్రభుత్వఆధ్వర్యంలోగాని, ఏ దైనను పని చేయుచు, ఒక సంస్థలో డైరెక్టర్ గా ఉన్ననూ, ఈ సెక్షన్ క్రింద అతడు శిక్షార్హుడు కాదు).

2. అయినప్పటికి ఉప సెక్షన్ (1) లో పొందువరచినట్లు ఏదైనా ఒక అధికారి ఈ చట్టం ప్రకారం సంస్థలో నేరం చేసి , అది అతని సమ్మతి మరియు ఉద్దేశ పూర్వకముగా సమ్మతించినను , లేదా దానికి

అతనిపై ఆరోపించినను , లేదా అతని అశ్రద్ధ ఉన్నట్లైతే , ఏ డైరెక్టర్ , మేనేజర్ , సెక్రెటరీ లేదా ఇతర అధికారులు అందరూ కూడా నేరస్థులుగా భావించి , వారిపై కేసు వేసి , మరియు వారిని శిక్షించవచ్చును.

ఆ సెక్షన్ ను ఈ క్రింది విధముగావిశదీకరించిరి.

సదరు సెక్షన్ కొరకు విశదీకరణ.

ఎ) “ కంపెనీ” అనగా కార్పొరేట్ వ్యవస్థ మరియు జనసముదాయము గల సంస్థ మరియు

బి. “ డైరెక్టర్ ” ఒక సంస్థకు సంబంధించి, అనగా ఒక భాగస్వామి ఆ సంస్థలో

10. సెక్షన్ 141 లో విశదీకరించునట్లుగా , “కంపెనీ” అనగా ఎవరైనను కార్పొరేట్ మరియు సంస్థలో ఉండే వ్యక్తులు. 141 వ సెక్షన్ లోని ఉప సెక్షన్ (1) సిద్ధాంతము ఏమనగా ,138 సెక్షన్ ప్రకారం ఒక కంపెనీ నేరమునకు పాల్పడినట్లైతే , సదరు కంపెనీ మరియు దానిలోని అందరూ వ్యక్తులు, నేరము జరిగిన సమయంలో , కంపెని వ్యాపారంలో ఇన్ చార్జుగా , ఉన్నవారు వారి ప్రవర్తనకు భాధ్యులు కావున వారు నేరస్థులుగా పరిగణించబడును.

11. పైన ఉదహరించిన నిబంధన యొక్క అవశ్యతను అమలు చేసినారా లేదా తెలిసికొను సందర్భములో చట్టబద్ధమైన సూత్రమును దృష్టిలో పెట్టుకోవాలి. అనగా , సంస్థ భాగస్వామ్యములో గల భాగస్వాములు ఎవరన్నది సంగ్రహముగా తెలుసుకోవలెను.

విశదీకరణ (ఎ) లో తెలిపిన విధముగా కంపెనీ అనగా సంస్థ అని కూడా నిర్వచించవలెను.

12. ఫిర్యాదులోని అంశములు 141(ఇ) సెక్షనులోని అంశములకు సరిపోవునా లేదా అనునది ప్రస్తుత విషయము. కాబట్టి , ఫిర్యాదులోని అంశము సూక్ష్మముగా చదివి , నిర్ధారణకు రావలెను. ఫిర్యాదులోని అంశములు ఏమనగా భాగస్వామ్య సంస్థలో 1 వ ప్రతివాది భాగస్వామి మరియు అతను డేటా నమోదు కొరకు ఒప్పందము పొంది వాటిని ఫిర్యాదుదారునితో ఉప ఒప్పందము కుదుర్చుకున్నాడు. ఫిర్యాదుదారుని వాదన ఏ మనగ ముద్దాయి రూ.1 ,00,000 నగదు రూపంలో స్వీకరించి డేటా నమోదు పని ఇచ్చినాడు. సదరు డేటా నమోదు పని పూర్తి అయిన పిదప ముద్దాయి రెండు చెక్కులు, తేదీ. 1 నవంబర్ 2010 మరి యొక్క చెక్కు తేదీ. 8 డిసెంబర్ 2010 గా 2 ,00,000 మరియు 2 ,50,000 (వరుస క్రమంలో) జారీ చేసినాడు. వాటిని చెల్లింపు నిమిత్తం కొరకు జమ చేయగా, ఖాతాలో సరిపడు నిల్వలు లేవని వాపసు చేసినారు . తదనంతరము మాత్రమే సదరు 1 వ ప్రతివాది, రూ.1,00,000 లను అతని ఖాతా నుండి 8 ఫిబ్రవరి 2011 మరియు 10 ఫిబ్రవరి 2011

లో బదిలీ చేసినాడు. పిర్యాదులోని అంశములు తెలియచేయునది ఏమనగా కక్షిదారులు బందువులు అయివున్నారు. తదుపరి కార్యనిర్వాహక సభ్యుడు రెండు చెక్కులు 30 మే నెల 2011 మరియు 19 జూలై నెల 2011తో 2 ,00,000/– విలువతో రెండు నెలల్లో చెల్లించెదనని హామీ ఇచ్చినారు. చెక్కులు జారీ చేసినాడు. తదుపరి ఆ చెక్కులు ఖాతాలో సరిపడు నగదు లేని కారణంగా వాపసు అయిన పిదప , తను ముద్దాయిలకు సదరు విషయం తెలియపరచగా , వారు ఆ రెండు చెక్కులను మరలా ఖాతాలో జమ చేసినచో వాటి చెల్లింపులు జూలై నెల 2011 లో చెల్లించేదనని హామీ ఇచ్చినారుని. ఫిర్యాదుదారుని అభియోగము.

13. అతని నివేదన ఏమనగా , పైన తెలిపిన అభియోగములు 141 సెక్షన్ క్రింద సరిపోవుననియు నిజముగా 1వ ముద్దాయి కూడా సదరు సంస్థ నందు భాగస్వామియే. అనియు తెలుపుచున్నది.

14. సాధారణ సూత్రములను అనుసరించి న్యాయమును చెప్పే ఇదే ధర్మాసనములోని ద్విసభ్య న్యాయమూర్తులు గున్మల సేల్స్ ప్రైవేట్ లిమిటెడ్ కేసులో (పైన చెప్పిన) దానిని ఊటకించినారు.

30. ఒక పిటిషన్ కొట్టి వేసే క్రమంలో , ప్రస్తుతం మన ముందున్న కేసులో,సదరు ఫిర్యాదును మొత్తముగా చదివినచో , ఉన్నత న్యాయస్థానములో మౌళికముగా సమర్పించిన అభియోగములు సరిపోవునని గ్రహించవచ్చు. అది డైరెక్టర్ గారి మీద ఉన్న కేసుగా చూడవచ్చు,డైరెక్టర్ గారి మీద ఉన్న అభియోగం తేలిపోయినట్లుగా నివేదించుటకు ఏమియు లేదు,మరియు ప్రాధమికముగా ఆయన మీద అభియోగం లేదని , చెప్పతగదు. కనుక అతని పాత్ర ఉన్నదో లేదో కేసు విచారణలో తెలుకొనవచ్చును. తదుపరి కేసు నందు ఉన్నత న్యాయస్థానం , సదరు పిటిషను,ప్రాధమికముగా ఉన్న అభియోగములు రద్దు చేయవచ్చును.సదరు ఉన్నత న్యాయస్థానం తప్పు పట్టలేని,లేదా ఒప్పుకొనదగిన సాక్ష్యములు లేదని భావించినచో, డైరెక్టర్ గారు ఏనాడు ఇంచార్జుగా లేరని మరియు డైరెక్టర్ గారు ఈ వ్యాపార లావాదేవీలలో బాద్యుడు కాదని ఒక అభిప్రాయమునకు వచ్చినచో , సదరు వ్యక్తిని చేయని నేరమునకు క్రింది కోర్టు నందు తప్పు పట్టుట న్యాయమును దుర్వినియోగము చేసినట్లే అగును.

31. ప్రాధమికఅభియోగము జారీ చేసినచో , ఫిర్యాదు దారుడు డైరెక్టరుకు వ్యతిరేకముగా ముందుకు సాగవచ్చును. అయితే ఒక డైరెక్టర్ గారి మీద నిరాధారమైన ఆరోపణలు చేసినారు అని

భావించినచో, సదరు వ్యక్తి సెక్షన్ 482 ప్రకారము వాటిని కొట్టి వేయమని చెప్పి , అతని ప్రేమేయము చెక్కును జారీచేయుటలో ఏమి లేదని తెలుపుచు , ఉన్నత న్యాయస్థానము నందు వాటిని రద్దు చేసుకొనుటకు కావలసిన సాక్ష్యములు లేదా ఒప్పుకో తగిన పరిస్థితులని వివరించుచు , తన వాదనను సమర్పించవలెను, సదరు వ్యక్తి తనను క్రింద కోర్టులో ముద్దాయిగా చూపుట న్యాయమును దుర్వినియోగం చేయడమే అనే వాదనను దృవీకరించవలసి ఉంటుంది. కానీ ప్రాధమికమైన అభియోగములను సరియైన వివరణము లేకుండా , తన ప్రమేయం లేదని ఫిర్యాదు రద్దు చేయవలెననికోరలేదు ఎందుకనగా మామూలుగా ప్రాధమిక అభియోగములు అతనిని క్రింది కోర్టులో విచారించుటకు సరిపోవును, ఎందుకనగా తదుపరి అతని పాత్ర ఏమిటి అనేది క్రింద కోర్టు ద్వారా తెలుసుకోవచ్చును. ఫిర్యాదును , రద్దు చేయడమైనది గంభీరమైన విషయము. అడిగినంత మాత్రమున ఫిర్యాదును కొట్టి వేయరాదు. సదరు ఫిర్యాదును కొట్టి వేయుటకు,డైరెక్టర్ ఎటువంటి నేరము చేయలేదని రుజువు చేయవలసి ఉంటుంది.

15. ప్రస్తుత కేసులో ఫిర్యాదులోని సంబంధిత పేరాగ్రాపులోని అంశములు , పైన పేర్కొనబడినట్లుగా, ఫిర్యాదులోని అంశములు సరిపోవును. అవి. ( I) భాగస్వామ్యము తీరు (II) సదరు వ్యాపారములో జరుగుచున్నవి. ( III) వ్యాపారములో ప్రతి ముద్దాయి యొక్క పాత్ర ముఖ్యముగా ఫిర్యాదులో పేర్కొనబడిన అంశములు చాలును. అభియోగములోని అన్నీ చోట్ల ముద్దాయిల ప్రస్తావన బహుళము అనే అర్ధం ఉన్నది. దానికి తోడు , ఈ కాంట్రాక్టుకు సంబంధించి ప్రతి ఒక్కరి పాత్ర దానిని నిర్వహించు దానిలో , చివరిగా చెక్కులుచెల్లనివిషయం విశదము అగుచున్నది.

16. ఫిర్యాదులోని పొందుపరచిన అంశములు వాస్తవముగా, మొదటిసారి జారీ చేయబడిన చెక్కులు సరియైన నిల్వ లేక వాపసు చేయబడినవి. ఇంకా చెప్పేది ఏమనగా మొదటి ప్రతివాది రూ. 1,00,000లు 8వ తారీఖు ఫిబ్రవరి నెల 2011 , మరియు 10వ తారీఖు ఫిబ్రవరి నెల 2011లో బదలాయింపు చేసినాడు. ఫిర్యాదులో ఇంకా అంశములు , రెండవసారి కూడా జారీ చేసినా చెక్కులు చెల్లుబడి కానందున , ముద్దాయి ఫిర్యాదుదారుడితో చెప్పినది ఏమనగా , వాటిని తిరిగి , చెల్లింపునకు జమ చేసినచో జూలై నెల 2011లో వాటిని చెల్లించెదనని భరోసా ఇచ్చినాడు. పైన పేర్కొన్న అభియోగములు 141 (1) సెక్షన్ కి కావలసిన లక్షణములకు సరిపోవును.

17.ఉన్నత న్యాయస్థానము మొదటి ముద్దాయి ఒక కంపెని అనియు , మరియు ఇతర ఇద్దరు ముద్దాయిలు డైరెక్టర్స్ అని ముందుకు సాగినది. సెక్షన్ 141లో “కంపెనీ” అనే పదానికి

నిస్సందేహముగా, ఒక సంస్థ లేదా వ్యక్తుల సమూహముగా తెలుపుచున్నది. వాస్తవముగా ప్రస్తుత కేసులో ఉన్నత న్యాయస్థానం ఈ కేసులోని మొదటి ముద్దాయి , భాగస్వామ్య సంస్థ , ఇతర ఇద్దరు ముద్దాయిలు కూడా ఆ సంస్థలో భాగస్వాములే అనే విషయంలో పొరపాటుపడినది.

18. ఏది ఏమైనప్పటికి , పైన చెప్పిన కారణములతో , ఉన్నత న్యాయస్థానం ఈ క్రిమినల్ కేసులో ఒకటవ ప్రతివాది పైన ఉన్న కేసును రద్దు చేసే విషయములో తప్పు చేసినది , అనే అభిప్రాయమునకు మేము వచ్చినాము.

19. తదను గుణంగా మేము ఈ అప్పీలును సమ్మతించుచు , ఉన్నత న్యాయస్థానం తేదీ 13 జూన్ 2018 నాడు ఇచ్చిన ఉత్తర్వులు కొట్టివేయచు ఈ తీర్పు చెప్పడమైనది.

20. ఇట్టి సమయములో , అభిమన్యు భండారీ , గౌరవ న్యాయవాది గారు సమర్పించునది ఏమనగా ఒకటవ ముద్దాయిని క్రింది కోర్టులో హాజరు కాకుండా ఉండేలా ఉత్తర్వులు ఇవ్వమని కోరడమైనది. మేము 1 వ ముద్దాయిని క్రింది కోర్టులో ఈ విషయముపై అర్జీ వేసుకొనుటకు వీలు కల్పించుచు , అట్టి విషయములో క్రింది కోర్టు న్యాయమూర్తి గారు దానిని చట్ట ప్రకారం నిర్ణయి ంచేదరని తెలియ చేయడమైనది.

న్యాయమూర్తి

(డా. ధనుంజయ. వై చంద్రచూడ్)

న్యాయమూర్తి

(హేమంత్ గుప్తా)

న్యూఢిల్లీ
ఏప్రిల్ 5, 2019

**గమనిక :** స్థానిక భాషలో అనువదించబడిన తీర్పు అతడు/ఆమె యొక్క స్థానిక భాషలో అర్థం చేసుకోవడానికి మాత్రమే పరిమితము.ఇది ఏ ఇతర ప్రయోజనాల కోసం ఉపయోగించరాదు. అనువదించిన స్థానిక భాష తీర్పు మూలము ఆంగ్లము గల తీర్పు ప్రామాణికమైనది.